డైనమిక్
# జనం వాయిస్
RNI NO: TGTEL/26/A0383
తెలుగు దినపత్రిక
ఫిబ్రవరి 25, 2026 బుధవారం
DYNAMIC JANAMVOICE
WWW.JANAMVOICE.COM
6PM
స్పెషల్ ఎడిషన్

## లా పినోజ్ పిజ్జా రెస్టారెంట్ లో బొద్దింకల కలకలం



**జనం వాయిస్, హైదరాబాద్:**

ముసారం బాగ్ లో మెట్రో పిల్లర్ నంబర్ 1505 సమీపంలోని పిజ్జా రెస్టారెంట్ లో వినియోగదారుడు పిల్లల కోసం పిజ్జా ఆర్డర్ చేశాడు.పిజ్జా నుంచి బొద్దింకలు రావడం తో షాక్ కు గురైన వ్యక్తి ఇదేమిటి పుడ్ కోర్ట్ నిర్వాహకులను ప్రశ్నించాడు. నిర్వాహకులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తూ పొంతలేని సమాధానం చెప్పి తరవాత తప్పు జరిగింది అని ఒప్పుకున్నారు. ఆగ్రహం చెందిన బాధితుడు మీడియా కు పుడ్ సేఫ్టీ,పోలీసు అధికారులకు సమాచారం అందించారు.

## తిన్న ఇంటి వాసాలే లెక్క పెట్టింది

**జనం వాయిస్, హైదరాబాద్:**

హబ్సిగూడలోని రిటైర్డ్ సైంటిస్ట్ ఇంట్లో అన్నం పెట్టిన ఇంటికే కన్నం వేసిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఓయూ ఏసిపి జగన్ తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలానికి చెందిన అల్లం తేజస్విని హబ్సిగూడ లోని గ్రీనిల్స్ కాలనీలో రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ పి ఎల్ కె ఎం రావు ఇంట్లో పని మనిషిగా విధుల్లో చేరింది. అయితే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అల్లం తేజస్విని ఇంట్లో ఉన్న బంగారాన్ని దొంగిలించి ఆర్థిక ఇబ్బందుల్లో నుంచి గట్టెక్కాలని నిశ్చయించుకుంది. ఈ నెల 23న ఇల్లు శుభ్రం చేస్తున్న సమయంలో ఇంటి యజమాని కళ్ళు కప్పి సుమారు 9 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించింది. అనుమానం వచ్చిన ఇంటి యాజమాని బీరువాను తీసి చూడగా బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో కంగారుపడ్డ ఇంటి యాజమాని ఓయూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాంతో కేసు నమోదు చేసిన పోలీసులు కేవలం 36 గంటల్లో చాక చక్యంగా నిందితురాలని అరెస్టు చేసి, ఆమె దగ్గర్నుంచి 9 తులాల బంగారు ఆభరణాలతో పాటు, పదివేల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. అనంతరం కేసును చాకచక్యంగా చేదించిన సిబ్బందికి ఏసీపీ జగన్ రివార్డును అందించి అభినందించారు.

# హంతకులకు ఉరి శిక్ష వేయాలి

## కుమ్మెర జాతర బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

**జనం వాయిస్, నాగర్కర్నూల్**



కుమ్మెర మల్లన్న జాతరలో కాంగ్రెస్ గూండాల దాడిలో మృతి చెందిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పరామర్శించారు. బాధితుల కుటుంబానికి అండగా ఉంటామని, వారికి పది లక్షలతో ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి తక్షణ సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను కలిసి కుటుంబానికి సంఘీభావం తెలిపారు. కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ సమాజం మొత్తం బాధతో, ఆవేదనతో తలదించుకునే దుర్మార్గమైన సంఘటన కుమ్మెరలో జరిగింది. పసిపాప హంతకులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కడు ముమ్మాటికి దోషినే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఎంపీ ఎవరైనా ఆ పసిపాప ప్రాణాలు తీసిన హంతకులకు అండగా నిలబడటం ముమ్మాటికి తప్పే నని అన్నారు.

హంతకుడు ఎవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా వారిని జైల్లో పెట్టాలి. దాడి చేసిన 8 మంది పైన ముమ్మాటికి హత్యానేరం కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేసారు. దిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలి. పసిపాపను హత్య చేసిన హంతకులను శిక్షించి జైల్లో వేయాలి, అవసరమైతే ఉరిశిక్ష వేయాలి కానీ బయటకి వదలవద్దని కేటీఆర్ డిమాండ్ చేసారు.

## చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడు ప్రభుత్వ ఉద్యోగి

**జనం వాయిస్, కృష్ణా జిల్లా:**



తిరువూరు (మం) చిక్కుళ్ళగూడెంలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధురాలైన ఉప్పు అనసూర్య మెడలో 40 గ్రాముల బంగారు నాన్తాడు చైన్ స్నాచింగ్ కు గురయింది. నిందితుడు విజయవాడకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి (అసిస్టెంట్ లైన్మెన్) నంద సుభాష్ కావడం గమనార్హం. అదేవిధంగా దొంగతనానికి ఉపయోగించిన బైక్ గానుగపాడు గ్రామంలో కొట్టేసిన వైనం. పోలీసులు బంగారంతో పాటు బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఉద్యోగం చేస్తూ చెడు వ్యసనాలకు బానిసై నేరాలకి పాల్పడుతున్న నంద సుభాష్ ను లక్ష్మీపురం శివారులో అరెస్టు చేసినట్లు సీఐ కే.గిరిబాబు మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై రాజు, ఐడి పార్టీ కానిస్టేబుల్ షేక్ ఖాసిం పాల్గొన్నారు..

## హైకోర్టుకు బాంబ్ బెదిరింపు మెయిల్

### నాంపల్లి సిబిఐ కోర్టుకు కూడా

**జనం వాయిస్, హైదరాబాద్**




హైకోర్టు, సిబిఐ కోర్టులో బాంబు పెట్టామని బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులు అప్రమత్త మయ్యారు. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్ లతో తనిఖీలు చేపట్టారు. వారంలో మూడోసారి బెదిరింపు మెయిల్ వచ్చింది. గత వారంలో నాంపల్లి సీబీఐ కోర్టు పేల్చేస్తామని ఆగంతకులు మెయిల్ చేసారు. ఈసారి నాంపల్లి క్రిమినల్ కోర్టు సూపరింటెండెంట్ కు మెయిల్ చేసారు. తనిఖీల అనంతరం ఫేక్ మెయిల్ గా నిర్ధారించారు. వరుస ఫేక్ మెయిల్స్ పై పోలీసులు సీరియస్ అయ్యారు. స్పెషల్ టెక్నీకల్ టీమ్స్ వీటిపై పై పని చేస్తున్నాయంటున్న పోలీసులు, త్వరలో ఆగంతకులను పట్టుకుంటామని అన్నారు.

# పరీక్ష రాస్తు ప్రసవం.

- పదో తరగతి బోర్డు పరీక్ష రాస్తున్న ఓ మైనర్ విద్యార్థి.
- వాష్‌రూంలోనే పండంటి మగబిడ్డకు జన్మ.

**జనం వాయిస్, భోపాల్. ఫిబ్రవరి 25:**

మధ్యప్రదేశ్‌లో అత్యంత విస్తుపోయే ఘటన చోటుచేసుకుంది. పదో తరగతి బోర్డు పరీక్ష రాస్తున్న ఓ మైనర్ విద్యార్థిని, పరీక్షా కేంద్రంలోని వాష్‌రూంలోనే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ అనూహ్య సంఘటనతో పరీక్షా కేంద్రంలో తీవ్ర కలకలం రేగింది. ధార్ జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతమైన పిథాంపూర్‌లో మంగళవారం ఈ ఘటన జరిగింది.వివరాల్లోకి వెళితే... పిథాంపూర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో పదో తరగతి గణితం పేపర్ రాస్తున్న విద్యార్థినికి మధ్యలో తీవ్రమైన కడుపునొప్పి వచ్చింది. ఇన్విజిలేటర్ అనుమతితో ఆమె వాష్‌రూంకు వెళ్లింది. అయితే, చాలాసేపటికీ తిరిగి రాకపోవడంతో పాటు లోపలి నుంచి పసికందు ఏడుపు వినిపించడంతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. తలుపులు తెరిచి చూడగా, విద్యార్థిని బిడ్డను ప్రసవించి ఉండటం చూసి నిశ్చేష్టులయ్యారు.వెంటనే పరీక్షా కేంద్రం యాజమాన్యం 108 అంబులెన్స్‌కు సమాచారం అందించింది. తల్లీబిడ్డను హుటాహుటిన స్థానిక



కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై పోలీసులు జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు ఇండోర్ జిల్లాలోని బెత్మా ప్రాంతానికి చెందినది కావడంతో కేసును అక్కడి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు ధార్ ఏఎస్పీ విజయ్ దబూర్ మీడియాకు వెల్లడించారు. విచారణలో భాగంగా గత రెండేళ్లుగా ఓ యువకుడితో పరిచయం ఉన్నట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. ఆమె వాంగ్మూలం ఆధారంగా నిందితుడిని గుర్తించామని, త్వరలోనే అతడిని అరెస్ట్ చేస్తామని పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిపై పోక్సో సహా సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బాసర విద్యార్థిని ఆత్మహత్య

**జనం వాయిస్, నిర్మల్:**

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటి లో ఈ1 మొదటి సంవత్సరం చదువుతున్న వసంత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థులందరూ క్లాస్ రూమ్ లకు వెళ్ళాక హాస్టల్ రూములో ఎవరూ లేని సమయంలో యమున గర్ల్స్ హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థినిని హుటాహుటిన బైసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు ధృవీకరించారు.





## తెలంగాణ లో క్షీణిస్తున్న శాంతి భద్రతలు

### డీజీపీకి బీజేపీ వినతి పత్రం

**జనం వాయిస్, హైదరాబాద్:**

రాష్ట్రంలో శాంతిభద్రతలు అడుగంటాయి., హిందూ సమాజంపై వరుస దాడులు జరుగుతున్నాయని తెలంగాణ బీజేపీ నేతలు బుధవారం నాడు డీజీపీ శివధర్ రెడ్డిని కలిసి బిజెపి పక్షాన వినతిపత్రం సమర్పించారు. బాన్సువాడలో హిందువులపై అక్రమ కేసులు బనాయించడం, కామారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి, రుద్రూర్లో మహిళా న్యాయవాదిపై మతోన్మాదుల దౌర్జన్యం... ఇవన్నీ రాష్ట్రంలో అడుగంటిన చట్టబద్ధ పాలనకు ప్రత్యక్ష నిదర్శనాలని బీజేపీ రాష్ట్ర అధక్షుడు రామచంద్రరావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ‘ఓటు బ్యాంకు‘ మరియు ‘బుజ్జగింపు‘ రాజకీయాల వల్లే రాష్ట్రంలో తీవ్రవాద, అసాంఘిక శక్తులు పేట్రేగిపోతున్నాయి. నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో బిజెపి పక్షాన రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని డీజీపీ కి స్పష్టం చేశామని అయన అన్నారు.